# వినీత్ నారాయణ్ మరియు ఇతరులు

వర్సెస్

యూనియన్ ఆఫ్ ఇండియా మరియు మరొకరు

జనవరి 30, 1996

[జె.ఎస్. వర్మ, ఎస్.పి. భరూచ మరియు ఎస్.సి. సేన్, న్యాయమూర్తులు]

*హవాలా లావాదేవీలు:*

*దర్యాప్తు – ఒక వ్యక్తి యొక్క స్థానం మరియు హోదాతో సంబంధం లేకుండా ప్రతి వ్యక్తిపై ప్రతి ఆరోపణను వేగంగా దర్యాప్తు చేయాలి – ప్రభుత్వ సంస్థల నిష్పక్షపాతమైన పనితీరు ప్రజల యొక్క విశ్వాసమును నిలబెట్టుకొనుటకు ఇది అనివార్యమైయున్నది – సూచనలు జారీచేయబడినవి.*

క్రిమినల్ ఒరిజినల్ అధికార పరిధి: రిట్ పిటిషన్ (క్రిమినల్) నెం. లు 340-43/1993.

(భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 ప్రకారం.)

పిటిషనర్ల తరపున అనిల్ బి. దివాన్, Ms. లతా కృష్ణమూర్తి, ఎ.కె.సహూ మరియు Ms. కామిని జైస్వాల్.

ప్రతివాదుల తరపున డి.పి.గుప్త, సోలిసిటర్ జనరల్ మరియు ఎన్.నటరాజన్, పి. పరమేశ్వరన్.

న్యాయస్థానము యొక్క ఈ క్రింది ఉత్తర్వులు వెలువరించబడినవి.

ఈ రిట్ పిటిషన్ యొక్క వాస్తవమైన పరిధి ఇంతకుముందలి విచారణ సమయమునందే సూచింపబడింది. ఈ స్థితి యందు ఎప్పుడైతే కొన్ని అభియోగ పత్రములు ప్రత్యేక న్యాయస్థానము నందు దాఖలు చేయబడినవో, మరియు ఈ విషయము గురించి ప్రసార మాధ్యమాలలో దాని యొక్క వాస్తవ పరిధి గురుంచి గణనీయమైన ప్రచారము జరిగిందో, దీని గురించి ఒక సముచితమైన ఆదేశములను, ఈ చరిత్ర యందు భాగంగా జారీ చేయడమైనది.

ప్రభుత్వ సంస్థలైన CBI మరియు రెవెన్యూ అధికారులు వారి యొక్క చట్టపరమైన బాధ్యతలను నిర్వహించుటలో విఫలులైనారని మరియు CBI వారి ఆకస్మిక దాడుల యందు వారు

“జైన్ డయరీస్” జప్తు విషయములో సరియైన రీతిలో దర్యాప్తు చేయుట యందు విఫలులైనారని రిట్ దరకాస్తులోని ఆరోపణల సారాంశము. కొందరు తీవ్రవాదుల నిర్భందము వారికి రహస్యమైన మరియు చట్ట విరుద్ధమైన రీతిలో కళంకమైన రీతిలో హవాలా లావాదేవీల ద్వారా ఈ ఆర్థిక సహకారము చేసిన విషయము కనుగొనబడిందని; మరియు ఇది ఎంతో మంది ముఖ్యమైన రాజకీయ నాయకులు, అధికారులు మరియు నేరస్తులు, ఎవరైతే చట్ట విరుద్ధమైన ప్రతిఫలములకు చట్టవిరుద్ధమైన వనరుల ద్వారా డబ్బు తీసుకున్నారో; CBI మరియు ఇతర ప్రభుత్వ సంస్థలు పూర్తి దర్యాప్తు చేయుట యందు విఫలమయ్యి ఆ విషయాన్ని న్యాయపరమైన ముఖ్యాంశము యొక్క విచారణ వరకు తీసుకొని వెళ్ళి తప్పు చేసిన వారిని విచారించకుండా ఉన్నారో; ఇందు ఎవరికైతే ప్రమేయం కలదో వారిని రక్షించుటకు; ఎవరైతే ఈ ఏర్పాటు నందు చాలా పలుకుబడి మరియు శక్తి వంతులై ఉన్నారో; ఈ విషయము దేశంలోని ప్రజా జీవితంలో ఉన్నత వర్గాలలో నేరానికి మరియు అవినీతి మధ్య సంబంధం వున్నదని వెల్లడిస్తుంది, ఇది నీతి, రక్షణ మరియు దేశములోని ఆర్థిక వ్యవస్థకు తీవ్రమైన భయాందోళనను కలిగిస్తుంది, ఈ చట్టము యొక్క నియమాలను సంక్షోభాన్ని నిలుపుటకు మరియు దేశ ప్రజాస్వామ్యాన్ని రక్షించుటకు ప్రభుత్వ సంస్థలు ఇందులో ప్రమేయము కలిగిన ప్రతి ఒక్కరిపైన, వారు ఈ వ్యవస్థలో ఎంత ఎత్తులోని వారైనా తమ చట్టబద్ధమైన బాధ్యతలను నిర్వర్తించుటకు బలవంతము చేయాలి.

ఈ కేసు నందలి పరిస్థితులు, ఈ కేసు చాలా ప్రజా ప్రాముఖ్యత కలిగి ఉన్నదని మరియు న్యాయస్థానము ప్రభుత్వ సంస్థలు ఈ విధి నిర్వర్తించుటకు నియమించిన విధంగా వారికి అప్పగించిన కార్యములు మరియు బాధ్యతలు చట్టపరంగా నిర్వర్తిస్తున్నారా మరియు రాజ్యాంగము నందు పొందుపరుపబడిన సమానత్వ సిద్ధాంతము మరియు చట్టము యొక్క ప్రాథమిక సిద్ధాంతమైన “ఎవరు ఎంత గొప్పవారైన, చట్టము వారి కన్నా గొప్పది” అనే ఈ విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించునట్లుగా నిర్ధారించుకోవాలి. ప్రతి వ్యక్తి పైన మోపబడిన ఆరోపణలు, వారి యొక్క స్థితి మరియు హోదాతో సంబంధము లేకుండా దర్యాపు చేసి దానిని తొందరగా పూర్తి చేయాలి. ప్రభుత్వ సంస్థలు నిస్పక్షపాతంగా పనిచేయుటను గూర్చి పైన ప్రజా విశ్వాసమును నిలపెట్టుకొనుటకై ఇది అనివార్యమైయున్నది.

ఈ వ్యవహారము నందు మనకు ఆరోపణల గురుంచి గానీ నిందారోపణలు చేయబడిన వ్యక్తుల యోగ్యలతల గురుంచి మనకు సంబంధము లేదు, కానీ ప్రభుత్వ సంస్థల చట్టబద్ధమైన

విధులను సముచితంగా, సరియైన విధంగా, ప్రతి వ్యక్తి పైన చేయబడిన నిందారోపనాలపై దర్యాప్తు చేసి చట్టబద్ధంగా, చట్ట ప్రకారము సరియైన చర్య తీసుకున్నారా లేదా అన్నది మాత్రమే ముఖ్యము.

ఒక వేళ ఎవరి పైననైతే ప్రాథమికంగా కేసు స్థాపించబడిందో మరియు సమర్ధత కలిగిన న్యాయస్థానము నందు నిందారోపణ పత్రము దాఖలు చేయబడిందో, ఆ న్యాయస్థానము, ఆ కేసు యొక్క యోగ్యతలను చట్ట ప్రకారముగా విచారిస్తుంది.

అయినప్పటికీ, పూర్తి దర్యాప్తు తరువాత ఆ వ్యక్తిపైన, మరింత ముందుకు సాగుటకు ప్రాథమికంగా కేసు లేనట్లయితే, అతనిపై అట్టి కేసు మూసివేసి, దాని గురుంచి ఒక నివేదికను ఈ న్యాయస్థానికీ, సంబంధిత అధికారులు తమ యొక్క బాధ్యతలను సరియైన రీతిలో నిర్వర్తించుటలో విఫలము కాలేదని మరియు వారు సహేతుకంగా ముగింపుకు వచ్చిన ఈ న్యాయస్థానము మరియు సంబంధిత అధికారులు తృప్తి పడుటకై సమర్పించాలి. అలాంటి ఏ నివేదిక CBI గానీ ఏ ఇతర ప్రభుత్వ సంస్థ గాని ఇప్పటి వరకు ఈ న్యాయస్థానమునకు గాని నివేదించలేదు, అలాంటి సందర్భము వచ్చినప్పుడు, అట్టి నివేదికపైన ఈ న్యాయస్థానము తలచిన విధంగా చర్య తీసుకుంటుంది. ఈ న్యాయస్థానము యొక్క అనుమతి లేకుండా ఎలాంటి పరిష్కారమునకు రాకూడదని మరియు ఎలాంటి నేరాన్ని రాజీచేయుట గాని ఏ అధికా చేయరాదు.

ఈ కేసు నందు గణనీయమైన ప్రజా ఆసక్తి చేరి ఉన్నందు వలన, CBI మరియు ఇతర ప్రభుత్వ సంస్థలు, అవసరమైన దాని కన్నా ఎక్కువ కాలము ఈ కేసు యొక్క విచారణలో అలసత్వమును నివారించుటకై, ఈ పనిని త్వరగా పూర్తి చేయాలి. ఇంత వరకు సాధించిన ఫలితాలు మరియు ఆ విషయము దృష్టికి వచ్చిన దగ్గర నుండి పూర్తి దర్యాప్తు చేయుటకు అందుబాటులో ఉన్న సమయానికి సరితూగవు అని గమనించుట అనవసరము. ఈ కార్యము జాతీయ ప్రాముఖ్యత సంతరించుకున్నందు వలన ఈ పని పూర్తి చేయుటకై మరింత తాత్సారము చేయరాదు.

పిటిషన్ పరిష్కరించబడినది.

అనువాదము చేయబడిన ఇంగ్లిష్ పుటలు: 3

తెలుగు అనువాద పుటలు: 5

అనువాదకుడు: సత్యనారాయణ బివి.